# కూటి కోసం

దివాకర్ల సూర్యకుమారి



అప్పుడే భోంచేసి ఆయన పడుకుంటూండగా వీధిలో మళ్ళీ ఆ గొడవ మొదలైంది.

నేను భయపడినట్లుగానే ఆయన అన్నారు.

"అబ్బబ్బ!! ఏమిటి లతా ఆ గొడవ. అది వారం పూట మధ్యాహ్నం ఒక్క ఘడియ పడుకోనీకుండా —

కానీ వీధిలో మాత్రం - ఆమె అరుస్తూనే ఉంది, తిడుతూనే ఉంది, చీదరించుకుంటూ - పాపం ఆ పసివాణ్ణి గొడ్డుని బాదినట్లు బాదుతూనే ఉంది.

మధ్యాహ్నం పూట రోజూ నాకు అలవాటే ఆ గొడవ వినడం.

మేం ఆ ఇంట్లో దిగి వారం రోజులైంది.

ఆమె ఎవరో. ఆ పిల్లడ్ని ఎందుకలా కొడుతుందో నాకు అర్థం కాలేదు. రోజూ కంటే యీనాళ ఆమె మరీ గొంతుచించుకుని అరుస్తోంది.

గొంతు పగిలేలా ఏడుస్తున్నాడా పసివాడు.

ఆయన లేచి గబగబా వెళ్ళి తలుపు తీశారు.

ఆయన వెనకే వెళ్ళి చూడసాగాను.

వీధిలో ఆమె అరుస్తోంది —

"ఛీ! యదవా!! నా కడుపున చెడబుట్టావురా. నిన్ను నాకొదిలేసి, ఆడిమానాన్న ఆడు పోయాడు.

ఆ నాడే నిన్ను పీకపిసికి. ఏ గోతిలోనో. మూతిలో నో పారేసే పని యిరగడయ్యేది. తెల్లారింకాడ్నించీ నిన్ను కూడెట్టమని తినతే నా కాడేటుంది. నావల్లకాదురా నిన్ను పెంచడం. ఆకలాకలంటూ ఉరెట్టుకుంటే నానేం చేయాలను ..."

దారిన పోయేవాళ్ళెవరో అంటున్నారు —

"ఎందుకమ్మా ఆ పిల్లాడ్నలా కొడతావు?" అని.

"మీకెందుకులేవయ్యా. ఈడికి తెల్లారినికాణ్ణించీ తిండకావాలి. నాకేం యిల్లా వాకిలా. ఈడ్ని పెంచలేక నానా బాధపడుతున్నాను.

మాయదారి యదవ ఎప్పుడు మాసిపోతాడో గాని యదవ ... ఒకటే గోల ... అంటూ క్రిందపడి పొర్లిఏడుస్తూన్న ఆ కుర్రాడ్ని రెక్కపట్టుకుని పైకెత్తి మళ్ళీ కొడుతోంది.

ఆ దృశ్యం చూశాక వెనక్కి తప్పుకున్నాను. నా కళ్ళు చెమ్మగిల్లాయి.

ఆయన కూడా నా వెనకాలే వస్తూ "లతా! ఆ కుర్రాడికేమైనా తినడానికుంటే పిలిచి పెట్టు" అన్నారు.

నేను యింత అన్నం - కూర ఆకులో పెట్టి వీధిలోకి తీసుకెళ్ళేసరికి. ఎదురుగా ఉన్న అరుగు మీద ఆ పిల్లాడు కూర్చొని ఆత్రంగా చెరుకు ముక్క నములుతున్నాడు. ప్రక్కని గోడకి చేరబడి కూర్చొని ఆ పిలాడ్ని చూస్తోంది ఆమె. వాళ్ళిద్దర్నీ అలా చూసేసరికి నాకెంతయినా ఆశ్చర్యమేసింది. ఇంత వేగం వాతావరణంలో అంత మార్పెలా వచ్చిందో! నేను ఆ కుర్రాడ్ని పిలిచేసరికి "వెళ్ళమన్నావా?" అన్నట్లు తల్లి వైపు చూశాడు.

"అయ్యమ్మ కూడెడుతోంది. ఎల్లి తెచ్చుకోరా" అంది.

బరువెక్కిన కళ్ళు. వాడిపోయిన ముఖం. ఆశగావచ్చి రెండు చేతులూ చాచేడు.

జాలినిండిన హృదయంతో వాడు చేతిలో పెట్టిన అన్నం పట్టుకుని పరిగెత్తాడు

తరవాత రోజూ మధ్యాహ్నం పూట ఇంత అన్నం పెట్టేదాన్ని. అయినా రోజూ ఆమె నడివీధిలో ఆ పిల్లాడ్ని కొట్టడం మానలేదు.

ఒకనాడు రాత్రి ఆయన భోంచేసి. ఏదో రాసుకుంటున్నారు. నా పనులు ముగించుకుని. ఓ పుస్తకం పట్టుకుని. ఆయన ప్రక్కన ఏదో చదువుతుండగా, వీధిలో ఏవో మాటలు వినిపించసాగాయి.

"అమ్మా! నువ్వు తినే. యియ్యాల అయమ్మె ట్టిన పులుసు భలేగుంది. సూడే ఓ ముద్ద..."

"నాకెందుకు లేరా. తెల్లారికాడ్నుంచి తిండి లేదు. కడుపు నిండా తిన్నా. పాపిష్టి ముండని. నిన్ను పోషించుకోనేకపోతున్నాను. నీకు కడుపు నిండా ఇంత కూడెట్ట లేకపోతన్నాను. నా సేత తిట్లూ, దెబ్బలూ తింటేగాని. నీ కడుపు నిండకం నేదు. ఏటిసేసేది బాబూ. మాయదారి సెపంచికం ఇది. అయ్యా! అమ్మా! అని అడుక్కుంటే ఎంగిలి మెతుకు యిదలించరు. దయ అపయ్యం రెండూ ఒక్కాడే ఉంటాయి బాబూ!

నిన్ను కొట్టినందుకు నన్ను అసయ్యించుకుంటాడు - నిన్ను జాలిగా సూస్తాడు. నన్ను దయలేనిదని తిడతారు. ని మీద దయ సూపిస్తారు. నిదీనావస్త సూసి జాలికలిగి, దయ కలిగి, నీ చేతిలో పైసా. పరకా పెడతారు. అదేకావాలి బాబూ నాకు. నువ్వంటే ఈ సెపంచకం జాలి సూపిస్తే దయ కలిగితే చాలు ని మీద నాకు బెంగ ఉండదు. కాయకష్టంచేసి అయినా పోషించలేని పాపిష్టిదాన్ని.

"నాలుగు తన్ని యింత ముద్ద పడేస్తున్నావు ... ..."

"పల్లకోవే. నన్ను కొడితేగాని. నాను ఏడిస్తేగాని ఎవరూ డబ్బులివ్వరే. యింద నువ్వు తినే. తెల్లారిన కాడ్నుంచీ నువ్వు టీ కూడా తాగలేదు. తినే ......

— ఆ తల్లీ కొడుకుల మాటలు వినేసరికి అవాక్కై ఉండిపోయాం ఆయనా నేనూ —



నీ పెరుగు వెంతే కూడా చూసుకో

# అడల్టర్డ్ లవ్

మనం ప్రేమించినంతగా మా ఆవిడ నన్నెప్పుడు ప్రేమించటం
లేదని ఓ మధ్యాహ్నం అనుమానం వచ్చింది.

ఎందుకు మునుపటిలా ప్రేమించటం లేదని నేనడిగితే
"దుకాణా" చేయకూడదు "పొదుపు" పెరుగుతోందని జవాబు వినిపించింది,

నాకు ముద్దివ్వమని (అప్రాచ్యపు పద్ధతిలో నేనేం
పిల్లిక్కాళ్ళ తగలేదుమనుకుంటే , అడిగితే,
రేషన్ కార్డు కావాలంది కలకంఠి.
ముద్దిచ్చినా, పంచదార లేక ఇల్లాలి పెదాల్లో వెనకటి తీపి లేదు,

"మొరార్జీ కాఫీ" కషాయపు చేదులా ఆమె రుసరుసలు,
ఒకసారి వాకేసి, అప్పుడే దాని పక్షం చేరుతుంది
రోజు రోజుకో పార్టీ మార్చే ఎంపి, ఎమ్మెల్యేల్లా
"బెర్త్" లు (మంచాలు) దూరంగా వేశా వెందుకంటె
"బర్త్ కంట్రోలు" అంటుంది భామామణి
కాదంటే రేడియో (బర్త్ కంట్రోల్ వాళ్ళిచ్చిందికాదు!)
ఆన్ చేస్తుంది

"బర్త్ కంట్రోల్" చెయ్యటం అనవసరం, రోజూ రేడియోను
ఆన్ చేసి పెడ్తే అంతేచాలు, చెప్తుంది రేడియో వాత (రికార్డు) గొంతు
బంగారు తీగె (రైసు) ల తిని రంగు హరించుకుపోయి
జిగితగ్గి కీళ్ళనొప్పులెక్కువయి నీరసంతో పడిపో
తున్న మా ఆవిన్ని ఎన్నిసార్లు నా చేతుల్లోకి తీసుకున్నా
కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల్లా మళ్ళీ మళ్ళీ కూలిపోతోంది!

మోకాళ్ళ పైకి ఆ చీరె కట్టొద్దన్నా
నేనేం పురాణపు సీతనా! ఐ డోంట్కేర్ యూ, అన్న
ఇల్లాలి మాటలోని కటుకుదనాన్ని, మనసులోని
"మినీ" ప్రేమను గురించి ఇంకా ఏం వ్రాయను!

ఆన్ లోని అసల్ది "రేషన్" బ్లాక్ మార్కెట్లు
కుండ్లా పెరిగి పోతోంది — న్నా!

"రాజేంద్ర"